పెద్దమ్మ గుడిని సందర్శించిన మంత్రి మల్లారెడ్డి

అంకుశాపూర్ అవుశాపూర్లల్లో మంత్రి పర్యటన

ఘట్‌కేసర్ రూరల్, జూలై 29, ప్రభాతవార్త: మండలంలోని అంకుశాపూర్, అవుశాపూర్ గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులను పర్య వేక్షించారు. అంకుశాపూర్ గ్రామంలోని పెద్దమ గుడిని సం దర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని గ్రామస్తులు కోరారు. గ్రామం నుండి ఎన్ఎఫ్‌సీ నగర్ లింకు రోడ్డు పనులపై మంత్రి ఆరా తీశారు. దళితవాడలో నిర్మాణంలో ఉన్న మినీ ఫంక్షన్ హాలుకు 22 లక్షల రూపాయల నిధులు కావాలని అంచనా బడ్జెట్‌ను గ్రామస్తులు మంత్రికి అందజేశారు. అనంతరం అవుశాపూర్ గ్రామంలో మంత్రి పర్యటించి తన స్వంత నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మిడి జలజ, ఉప సర్పంచ్ బాలమణి, నాయకులు కొమ్మిడి సత్యనారాయణరెడ్డి, వేణుగోపాల్, కె.ఆంజనేయులు, పెద్ద రాములు, ఎం. బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఉత్తమ సిబ్బందికి బహుమతుల ప్రదానం

షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) : షాద్ నగర్ ఆర్టీసీ డిపో పరిధిలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండ క్టర్లు, మెకానిక్ విభాగాలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి శనివారం ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీప్యూటీ ఆర్ఎం బాబు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, అసిస్టెంట ఇంజనీర్ జంగయ్య, ఆంజనేయులు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులు పొందిన సిబ్బందితో డిపో అధికారులు

నాగారం మున్సిపల్‌లో మంత్రి మల్లారెడ్డి పర్యటన



నాగారం మెయిన్ రోడ్డులో మిలెన్ గార్డెన్స్ ముందు ఉన్న మురికి కాలువ పనులను పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర,జులై29,ప్రభాతవార్తః నాగారం మున్సిపల్ పరిధిలోని 5,18,19,20 వార్డులలోని వివిధ కాలనీలలో వరద నీటి సమస్య గురించి శనివారం రాష్ట్ర ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా కాలనీలలో భారీ వర్షాల కా రణంగా నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్న పటు రోడ్లను పర్యవేక్షించారు. అనంతరం వివిధ కాలనీల అధ్యక్షులు,ఇంజనీరింగ్ అధికారుల మ్యాప్ ప్రకా రం ఇట్టి సమస్యను బాక్స్ డ్రైనేజీ నిర్మాణం ద్వారా శాశ్వత పరిష్కారం చేస్తా నని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఇందుకు కావాల్సిన నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని తెలియజేశారు. కోమటికుంట నుంచి వచ్చే వరద నీటిని దాయరకుంటకు అక్కడి నుంచి చర్లపల్లి చెరువుకు తరలించేందుకు గతంలో ఉన్న నాలా ప్రకారమే డ్రైనేజీని నిర్మిస్తామని స్పష్టం చేసిన మంత్రి ఇప్పటికే పనులు ప్రారంభం అయినట్లు వాటికి అదనంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. జేఏసి పేరుతో ప్రభుత్వ నాలా ఒకటి,మెయిన్ రోడ్డు నుంచి మరో ప్లానన తయారీ చేసి పెట్టగా హెచ్ఎండిఏ మెయిన్ రోడ్డు నుంచి డ్రైనేజీ వేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు.దీంతో గతంలో ప్రభుత్వ నాలా ప్రకా రమే చేపడుతామని,మెయిన్ రోడ్డుపై కోర్టు స్టే ఉందని కౌన్సిల్ అందరి ఆమోగ్యం ఉన్నందున నాలాపై నిర్మాణం అని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,కమిషనర్ రాజేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్,కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, గోక కళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మి,అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి,గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి,కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి,కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి,బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుదనాపురం శ్రీనివాస్,పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర,కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్, స్వప్న,ఆదం షఫిక్,ఎండి రఫియా, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో ఐక్యత చిహ్నం ప్రదర్శిస్తున్న గౌడ సామాజికవర్గ ప్రజలు

గౌడ సంక్షేమం కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలి

ఆమనగల్లు, జూలై29, ప్రభాతవార్త: గౌడ సామాజికవర్గ ప్రజలు ఓటు బ్యాంకుగా మిగిలిపోకుండా కలిసికట్టుగా తమ హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో ముందుకు సాగాలని గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా సంఘాల ప్రతినిధులు అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గౌడ సామాజిక ప్రజల కృషి ఎనలేనిదని, ఉద్యమంలో కీలకపాత్ర పోషించి రాష్ట్ర సాధనలో తమవంతు పాత్ర పోషించారని వారు కొనియాడారు. రాజకీయ, ఆర్థిక స్వాలంభన దిశగా గౌడలు ముందుకు సాగాలని వారు సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని భవాని గార్డెన్స్‌లో శనివారం గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూర్వపు కల్వకుర్తి తాలూకా సమావేశం నిర్వహించారు. గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగ పకీరయ్యగౌడ్, గీతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆయిళ్ళ వెంకన్నగౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, తాలూకా సంఘం అధ్యక్షులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, చుక్కా అల్లాజీగౌడ్, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, బాలస్వామిగౌడ్, గంగరవిందర్‌గౌడ్‌లు హాజరై గౌడ సమస్యలు వాటి పరిష్కార దిశగా చేపట్టవలసిన చర్యలపై ప్రసంగించారు. సమావేశానికీ కల్వకుర్తి నియోజకవర్గం నుండి అన్ని ప్రాంతాలకు చెందిన గౌడ సామాజికవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈమేరకు ముఖ్య అతిథులు మాట్లాడుతూ గౌడ కులస్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న అర్హులైన గీతకార్మిక కుటుంబాలు నేటికీ లైసెన్సులు పొందలేకపోతున్నారన్నారు. కుటుంబపోషణకు ప్రమాదభరితంగా జీవన పోరాటం చేస్తున్న గౌడన్నకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వారు కోరారు. గ్రామాలనే నమ్ముకుని జీవిస్తున్న అనేక కుటుంబాలు నేడు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాయని, గౌడ కులస్థులకు ప్రత్యేక రుణాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో అందరం ఏకతాటిపై కలిసికట్టుగా సాగుతూ తమహక్కులను సాధించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో దూసకంటి యాదయ్యగౌడ్, గజ్జెయాదమ్మ, పల్లె నారాయణగౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్, పల్లె వెంకటయ్య, గజ్జె బాలకృష్ణ, వీరయ్యగౌడ్, లాలయ్యగౌడ్, రాఘవేందర్, పాలకూర్ల శ్రీనివాస్‌గౌడ్, పాలకూర్ల వెంకటయ్యగౌడ్, పాలకూర్ల జంగయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బిజెపిలో చేరిన డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి

బిజెపిలో చేరిన డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి

తాండూరు, జూలై 29, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. శనివారం ఢిల్లోలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, డికే అరుణ, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ల ఆధ్వర్యంలో పార్టీ ఇంచార్జ్ తరుణ్‌చుగ్ సమక్షంలో మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి బిజెపి పార్టీలో చేరారు. వారి వెంట వికారాబాద్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్ ఉన్నారు.

కన్యకపరమేశ్వరి ఆలయంలో ఎస్ఐ పూజలు

ఆమనగల్లు, జూలై29, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని కన్యకపరమేశ్వరి ఆలయాన్ని శనివారం నూతన ఎస్ఐ బల్‌రాంనాయక్ సందర్శించారు. శ్రీవాసవిమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎస్ఐ బల్‌రాంనాయక్‌ను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- జేపీ దర్గా - ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామాల మధ్య
రూ.6 కోట్లతో డబుల్ రోడ్డు పనులకు శ్రీకారం
- జేపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే

షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లే, పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని జేపీ దర్గా నుంచి ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామం వరకు రూ.6 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు జేపీ దర్గాలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మోహరం పండగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పల్లె బాటలో భాగంగా కోడిచెర్లతండా, కాచిగూడ తండా గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే పర్యాటించి కాచిగూడ తండా పరిధిలోని ప్రైమరీ స్కూల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో అందుతున్న సంక్షేమ పథకాలు నేడు ఇతర రాష్ట్రాల ప్రజలు సహితం కోరుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి పల్లె రూపురేఖలే పూర్తిగా మారిపోయాయని ఏ పల్లె చూసిన పచ్చదనంతో కళకళలాడుతున్నాయని సుందరమైన రహదారులు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు ఇంఛార్జీ ఎంపీపీ శోభా లింగంనాయక్, జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణ, ఇన్ముల్‌నర్వ సర్పంచి అజయ్‌మిట్టునాయక్, కాచిగూడ సరంచి సంతోష్‌కుమార్, కొండన్నగూడ సర్పంచి శ్రీనివాస్‌యా దవ్, తండా సర్పంచి రమేష్, తస్లీమ్ భాయ్, మైనార్టీ నాయకుడు రషీద్, ఎన్నం గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే

వక్ఫ్‌బోర్డు స్థలంలో ముస్లిం సోదరులకు

కమ్యూనిటీ భవనం నిర్మిస్తాం

నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి

కమ్యూనిటి భవణ నిర్మాణ పనులను పర్యవేక్షించిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి తదితరులు

మేడ్చల్, జులై 29. ప్రభాతవార్త ః మేడ్చల్‌లోని వక్ఫ్‌బోర్డు స్థలంలో ముస్లిం సోదరులకు కమ్యూనిటి భవణాన్ని నిర్మించి ఇస్తామని కార్మికశాఖ మంత్రి తనయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి తెలిపాడు. పట్టణంలోని సర్వేనెంబర్ 8లో గల వక్ఫ్‌బోర్డు స్థలంలో మంత్రి స్వంత నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటి భవణం నిర్మాణ పనులను మహేందర్‌రెడ్డి సమీక్షించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరుల కోరిక మేరకు స్వంత నిధులు 10 లక్షలు వెచ్చింది ఈ నిర్మాణ పనలు చేపడుతున్నామని తెలిపాడు. తొందరలోనె పనులు చేపట్టి పూర్తి చేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని అన్నారు. ఈ కార్మక్రమంలో జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందారెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ, నాయకులు నర్సింహారెడ్డి, లాయక్ అలీ, ముస్లింలు ఆరీఫ్, అబేద్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

మొహరం వేడుకల్లో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

పీర్లను దర్శించుకున్న బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి తదితరులు

కీసరలో పీర్ల పండుగలో ముస్లిం సోదరులతో టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

కులమతాలకతీతంగా మొహర్రం పండుగ

కొడంగల్,జూలై 29ప్రభాతవార్త : మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తు హిందు-ముస్లీం సోదరులుగా ఐక్యమత్యంగా మొహర్రం పండుగ ఉత్సవాలను వారం రోజులుగా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మొహర్రం ఉత్సవాల్లో భాగంగా శనివారం పీర్లతో అలై-బలై ఆడుతు ఆటాపాటలతో హోరెత్తించారు. ఇమామ్‌ఖాసీం, హస్సేన్-హుస్సేన్ పీర్ల సవారీతో గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడింది.హింధు, ముస్లీంల ఐక్యతను చాటే పీర్ల పండుగ ఉత్సవాలను చిన్నపెద్ద తేడా లేకుండా నిర్వహించారు.కొడంగల్ పట్టణంలోని జామా మసీదు,ఆర్యనగర్ తదితర ప్రాంతాలతో పాటు మండల పరిధిలోని హస్నాబాద్,రావులపల్లి,అంగడిరాయిచూర్, టేకులోడ్, అన్నారం, రుద్రారం,అప్పాయిపల్లి, ఊడిమేశ్వరం, నాగారం, పెద్దనందిగామ,చిన్ననందిగామా,పర్సాపూర్ తదితర గ్రామాల్లో ప్రతిష్టించిన పీర్లతో యువకుల అలై-బలై,మహిళలు బొద్దెమ్మల ఆటాపాటలతో ఘనంగా నిర్వహించి శనివారం నిమ్మజ్జనం చేశారు. మొహర్రం వేడుకల్లో భాగంగా వివిధ పార్టీల నాయకులు దట్టీలు కప్పుతు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించగా ఎంఐఎం నాయకులు ఎస్‌బీ.గుల్షన్ అధ్వర్యంలో ప్రజలకు షర్బత్‌ను పంపిణీ చేశారు. అన్నారంలో బారాఇమాం,హస్సేన్-హుస్సేన్ తదితర పీర్లను గుంటంలో ఉంచి అగ్గిపై నుంచి ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవాల్లో ముస్లీం సోదరులు ఎస్ఎం.గౌసన్,అసీఫ్‌ఖాన్, అశ్వాక్, హమీద్,తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో...

మేడ్చల్, జులై 29. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలో మొహర్రం పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పీర్ల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మేడ్చల్ పట్టణంలోని కిందిబస్తి వద్ద ఏర్పాటు చేసిన పీర్లను బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా ఆలంను సాంప్రదాయబద్దంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇందిరాగాందీ విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కౌడె మహేష్, కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ, బిఆ ర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పీర్లను నిలబెట్టడంలో ఆదర్శం దాత్రిక వంశీయులు

మేడ్చల్, జులై 29. ప్రభాతవార్త ః మేడ్చల్‌లో కులమతాలకతీయంగా పీర్లను నిలబెడుతూ దాత్రిక వంశీయులు ఆదర్శంగా నిలుస్తున్నారు. మొహర్రం పండుగ సందర్భంగా పట్టణానికి చెందిన దాత్రిక విఠల్ మనుమడైన దాత్రిక గిరిబాబు మేడ్చల్‌లో పీర్లను నిలబెట్టాడు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ మా తాత దాత్రిక విఠల్‌కు 1950 వ సంవత్సరంలో వ్యవసాయ బావిలో పీర్ల పంజా లభించగా అప్పటి నుండి నేటి వరకు వంశీయులము పీర్లను నిలబెడుతూ వస్తున్నామని తెలిపాడు. మా తాత అనంతరం మా నాన్న కృష్ణ, అనంతరం తాను పీర్లను నిర్వరామంగా నిలబెడుతూ వస్తున్నందున కులమాతాలకతీతంగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశాడు. అన్ని మతాలు సమానమేననే భావనతో తాము పీర్లను నిలబెడుతున్నామని, ఈ కార్యక్రమంలో దాత్రిక విఠల్ వారసులు పాల్గొన్నారు.

కీసరలో..

కీసర,జులై29,ప్రభాతవార్తః మండల కేంద్రమైన కీసరలో మొహర్రం పండుగ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ అషుర్ఖాన వద్ద జరిగిన పీర్ల పండుగలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరివర్ధన్‌రెడ్డికి ముస్లిం మతపెద్దలు దట్టీలు కట్టి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలిస్తుందని నాటి కాలంలో ఇమామ్ హసన్,ఇమామ్ హుస్సేన్ సహ పలువురు త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రంను నిర్వహిస్తున్నారని పీర్ల పండుగ పేరుతో తెలంగాణలో హిందూ ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కందాడి శివరాం రెడ్డి, నాయకులు చిక్కుడు రమేష్,దయానంద్‌గౌడ్,విజయ్‌రెడ్డి,నల్ల మధుసూధన్‌రెడ్డి,మల్లేష్‌యాదవ్,బసవయ్య,యాదగిరి,మైసయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పూడూరులో..

పూడూరు, జులై 29, ప్రభాతవార్త ; పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం మొహర్రం (పీర్ల పండగను) భక్తులు ఘనంగా జరుపుకున్నారు.కులమతాలకు అతీతంగా జరుపుకునే ఈ వేడుకలకు గతవారం రోజుల క్రింద మండలంలోని చెన్‌గోముల్, అంగడి చిట్టంపల్లి, మన్నెగూడ, పూడూరు, ఎన్కెపల్లి, కంకల్, నిజాంపేట్ మేడిపల్లి, సోమన్‌గుర్తి,మంచన్‌పల్లి,తుర్క ఎన్కెపల్లి,పెద్ద ఉమ్మెంతాల్ తదితర గ్రామాల్లోని మసీదుల్లో పీర్లను ప్రతిష్ఠించారు. మొహర్రం పండగ సందర్భంగా చుట్టుప్రక్కల గ్రామాలవారు ఒక గ్రామం నుండి మరో గ్రామానికి పీర్లతోపాటుగా వెళ్లికులమతాలకు అతీతంగా ఆలింగనం చేసుకొని సోదరభావం పెంపొందించుకునేందుకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకునే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది. ఈ వేడుకలను తిలకించేందుకు కడ్మూరు ,రేగడిమామిడిపల్లి, కుత్బుల్లాపూర్, బార్లావుపల్లి,పోతిరెడ్డిపల్లి, మేడిపల్లి కలాన్,మేడికొండ,బాకాపూర్‌గ్రామాల ప్రజలు భారీఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా కుడుక, ఊదుబెల్లం, దట్టీలతో పీర్లకు మొక్కులు తీర్చుకున్న భక్తులు ఆశన్న, ఊశన్న, ఆలావ ఆట, పాటలతో ఆలరించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్తు కో ఆప్షన్ మాజీ సభ్యులు అజీం,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్ధీన్,సర్పంచ్ మల్లిక,ఎంపిటిసి శ్యామల, నాయకులు రాయిస్‌ఖాన్,అమీర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

చెన్‌గోముల్ గ్రామంలో పీర్లకు ప్రార్థనలు చేస్తున్న పరిగి వ్యవసాయ మార్కెల్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్ధీన్ తదితరులు

త్యాగానికి ప్రతీక మొహర్రం : సర్పంచ్ హైదర్

రెగొండిలో షర్‌బత్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ తదితరులు

పెద్దేముల్, జులై 29, ప్రభాతవార్త: మొహర్రం మాసంలో పదో రోజున యుద్ధంలో మరణించిన వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటు త్యాగానికి ప్రతీక మొహర్రం అని సర్పంచ్ హైదర్ అన్నారు. శనివారం మొహర్రం పదో రోజును పురస్కరించుకొని పెద్దేముల్ మండలం రెగొండిలో దస్ మొహర్రంకా షర్‌బత్‌ను పంపిణీ చేశారు. ఇమాం హసన్,హుస్సేన్ గుర్తులుగా రూపాలను అలంకరించి వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ హైదర్ మాట్లాడుతూ గ్రామాలలో హిందు, ముస్లీంలు కలిసి మెలిసి మొహర్రం పండుగను ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సంజయ్యగౌడ్, నాగేష్, మోయిన్, ఖాజమియ్యా తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు. మొహర్రం సందర్భంగా ఆయా గ్రామాలలోని వీదుల గుండా పీర్లను ఊరెగించారు.అలావ్‌ల వద్ద పెద్దలు, మహిళలు,యువకులు ఆట, పాటలతో ఉర్రుతలూగించారు. అంతేగాకుండా ఆయా మసీదుల వల్ల వివిధ రకాల దుకాణాలను ఏర్పాటు చేశారు.

పాఠశాల గుర్తింపును దెబ్బతీస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కీసర,జులై29,ప్రభాతవార్తః వివిద సామాజిక మాధ్యమాలు ఉపయోగించుకుని ఫేక్ అకౌంట్ల ద్వారా నాగారం సెరినిటి పాఠశాల ఔన్నత్యాన్ని, ఖ్యాతిని, గుర్తింపును దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్న సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కీసర సిఐ వెంకటయ్యను సెరినిటి పాఠశాల ప్రిన్సిపల్ నోముల వసంత,కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డిలు శనివారం కలిసి వినతి పత్రం అందజే శారు.సిఐ వెంక టయ్య మాట్లాడుతూ సెరినిటి పాఠశాలపైన ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.త్వరలోనే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

సిఐకి ఫిర్యాదు చేస్తున్న కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డి

రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం ః కుంద్రు నర్సిములు

దౌల్తాబాద్, జులై 29 (ప్రభాత వార్త)ః రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తామని బీజేపీ కొడంగల్ నియోజకవర్గ కన్వీనర్ కుంద్రు నర్సిములు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కేంద్ర నాయకత్వం జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడయే ధ్యేయంగా బండి సంజయ్‌కు ప్రమోషన్ ఇస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న చర్చి ఫాదర్, ప్రతినిధులు

సికింద్రాబాద్, జూలై 29 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన క్రిస్టియన్ మైనారటి సెయింట్ మేరీస్ చర్చి ఫాదర్ మారినేని ఆరోగ్యం, క్యాథలిక్ సిమెట్రీ న్యూ బోయిగూడ పద్మారావునగర్ కమిటీ సభ్యులు జయరాజ్, ఆంతోని హార్సిలీ టార్పర్ మర్యాదపూర్వకంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌ను కలిశారు. అనంతరం బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు సబంధించిన క్రిస్టియన్ మైనారిటీ స్మశానవాటికలను అభివృద్ధి చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీ స్మశానవాటికల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు త్వరలోనే ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు పాల్గొన్నారు.

మెహర్రం మత సామరస్యానికి ప్రతీక: శ్రీగణేష్

సిక్ విలేజ్ లో ప్రార్థనలు చేస్తున్న కంటోన్మెంట్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్

బేగంపేట, జూలై 29 ప్రభాతవార్త : త్యాగానికి చిహ్నంగా అన్యాయం, అసత్యానికి వ్యతిరేకంగా మెహర్రం పండుగను ముస్లిం సోదరులు జరుపుకుంటారని, కంటోన్మెంట్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ తెలిపారు. మెహర్రం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని సిఖ్ విలేజ్, తాడ్‌బండ్, కాకాగూడా లోని పీర్లు ఆషూర్ఖానాను ఆయన సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ముస్లీములు కాకుండా అన్ని వర్గాల ప్రజలు నిర్వహిస్తారని, ఇది మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మెహర్రం పండుగను అందరూ కలసి మెలసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజాదావూద్, సలీం, అన్వర్, సుభాన్ తాజ్, నసీర్, గౌస్ అహ్మద్, ఇనాస్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో కులమతాలకు అతీతంగా జీవనం

బోయిన్ పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్

రసూల్‌పురా వార్డు 2లో మెహర్రం సందర్భంగా ప్రార్థనలు చేస్తున్న టీఎన్ శ్రీనివాస్

బేగంపేట జులై 29,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రజలు కుల మతాలకు అతీతంగా జీవనం సాగిస్తుంటారని, ఇది ఎంతో మంచి సాంప్రదాయమని బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ అన్నారు. మెహర్రం సందర్భంగా ఆయన రసూల్‌పురా వార్డు2లో ముస్లీం సోదరులతో కల్సి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా మెహర్రం అంటే ముస్లీం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారని ఇది ఎంతో సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ ముదిరాజ్, నసర్, ఎండి గఫర్, షేక్ గౌస్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసే దిశగా అడుగులు : నేమూరి శంకర్‌గౌడ్

కార్యకర్తలతో శంకర్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జులై 29, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని నియోజకవర్గ జనసేన ఇంచార్జీ నేమూరి శంకర్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, విలువలను, పార్టీ సిద్ధాంతాలను నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ఉన్న ఇంటింటికి తీసుకువెళ్ళి బూత్ స్థాయిలో బలోపేతం చేయడం కోసం తెలంగాణ కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ కమిటీ సభ్యులను శనివారం నియమించారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని యువకులను, పవన్ కళ్యాణ్ అభిమానులను, వీర మహిళలను జనసేన పార్టీలోకి ఆహ్వానించి యూత్ వింగ్, శక్తివంతమైన వీర మహిళ విభాగాలను నియమించి పార్టీని మరింత బలోపేతం చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మొహర్రం పీర్లకు దట్టీలు సమర్పించిన బిఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి

గుర్తు తెలియని యువకుని మృతి

బేగంపేట జులై 29,ప్రభాతవార్త : గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ నెల 28వ తేదీన బ్లూకోల్ట్స్ విధులలో ఉన్న ఎన్.రామకృష్ణ డయల్ 100 కు కాల్ రావడంతో వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నాడు. అక్కడ పరిశీలించగా బేగంపేట ఫతేనగర్ కొత్త బ్రిడ్జి మార్గంలో నేచర్ క్యూర్ ఆసుపత్రి సమీపంలో సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుడు అనుమానాస్పద స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. 108 సిబ్బంది ఆ యువకుడి ని పరిశీలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు దృవీకరించారన్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఆర్.జయచందర్ తెలిపారు. అతని వంటిపై బ్లూకలర్ చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతిని ఆచూకీ గుర్తించిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

పాడిరైతుకు ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్లు

రైతుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, జులై 29 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ గ్రామానికి చెందిన పిట్ల శంకర్ గేదేలు ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సహకారంతో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ శనివారం తన కార్యాలయంలో రైతు శంకర్‌కు రూ,1లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి వ్యాపారంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న నిరుపేద రైతు శంకర్ గేదేలు మృత్యువాత పడడం బాధకరం అన్నారు. ప్రభుత్వం నుండి సాయం అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణయాదవ్, గోపాల్‌రెడ్డి, ఆనంద్ కుమార్, భరత్‌కుమార్, ఫాక్స్ డైరెక్టర్ వెంకటేష్, బిఆర్ఎస్ మున్సిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూరి మల్లేష్, నాయకులు జక్కుల శ్రీనివాస్‌యాదవ్, ప్రేమ్‌కుమార్, నాగరాజు, 3వవార్డు ప్రెసిడెంట్ నర్సింగ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

బాపురావు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

సైఫాబాద్, జులై 29 ప్రభాతవార్త: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని పార్లమెంట్ సభ్యుడు సోయం బాపురావుకు వ్యతిరేకంగా శనివారం గన్‌పార్కులోని అమర వీరుల స్మారక స్తూపం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు, పార్లమెంట్ మాజీ సభ్యుడు రవీంద్రనాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ చేసిన చట్టాన్ని దిక్కరించి సోయం బాపురావు సోయలేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశంలో 745 ఆదివాసీ గిరిజన తెగలు ఉన్నాయని ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని ఆయన ఏలా మాట్లాడతారని ప్రశ్నించారు. బాపురావు వెనుక సిఎం కెసిఆర్ కుట్ర దాగి ఉందని, కెసిఆర్ కూడా కులాల మధ్యచిచ్చు పెట్టి పాలించే విధానమని ఆరోపించారు. ఒక ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపిదని, బిజెపి అధిష్టానం అనుమతి లేకుండా ప్రకటన చేసిన బాపురావును తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో రాష్ట్ర గవర్నర్‌కు వినతి పత్రం సమర్పిస్తామని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పోరేటర్ లీలారవి నాయక్, బంజారా నాయకులు నె ఫ్రూ నాయక్, అశోక్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

సైఫాబాద్, జులై 29 ప్రభాతవార్త: మణిపుర్‌లో జరుగుతున్న హింసాకాండను తక్షణమే నిరోధించి శాంతియుత వాతావరణ ఏర్పడేందుకు కే ంద్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మణిపుర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పట్టించకోకపోవడం వల్లనే అనేకమంది ఆదివాసీలు చనిపోయారని, వేలాది గాయాలకు గురైనారని, భయం నీడలో ప్రజలు జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మారణహోమానికి కారణమైన దుండుగలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, అక్కడ శాంతిని నెలకోల్పి ప్రజలకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే మాధవరం పాదయాత్రను జయప్రదం చేయాలి

కార్పోరేటర్ ముద్దం

డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పోరేటర్ ముద్దం

బేగంపేట జులై 29,ప్రభాతవార్త : ఆగస్టు నెల 1వ తేదీ నుంచి ఓల్డ్‌బోయిన్ పల్లి 119డివిజన్ లో జరగనున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్రను జయప్రదం చేయాలని ఓల్డ్‌బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కోరారు. శనివారం డివిజన్ లో కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పాదయాత్ర సమయంలో ఆయా బస్తీలకు వచ్చిన సమయంలో ప్రజల సమస్యలు ఎమైనా ఉంటే ఆయన దృష్టికి తీసుకు రావాలన్నారు. పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి సుధాకర్ రెడ్డి, నరేందర్‌గౌడ్, బలవంత్‌రెడ్డి, మక్కల నర్సింగరావు, కర్రె జంగయ్య, ఇర్ఫాన్, హరినాద్, లలిత, అనూరాధ, జాంగీర్, బుర్రి యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయడమే టిఎస్‌సి ముఖ్య ఉద్దేశ్యం : పుంజాల వినయ్ కుమార్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పుంజాల వినయ్ కుమార్

ఫిల్మ్‌నగర్, జులై 29, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయడమే తెలంగాణ సమాజ పార్టీ (టిఎస్‌సి) ముఖ్య ఉద్దేశ్యమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ తెలిపారు. శనివారం ఫిల్మ్ నగర్‌లోని తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ సోమవారం ఉదయం 11గంటలకు తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్ జనరల్ కౌన్సిల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాజకీయంగా బలహీనవర్గాల అభ్యున్నతి, అభివృద్ధి తదితర అంశాలపై చర్చాగోష్టి ఉంటుందని తెలిపారు. ఈ చార్చగోష్టిలో బిజెపి, కాంగ్రెస్, టీడిపి, బిఎస్‌పి, తెలంగాణ జన సమితి, వామపక్షాలు ఇతర పార్టీల ప్రతినిధులు, నిబద్ధత కలిగిన సామాజిక కార్యకర్తలు, మేధావులు, నిపుణులు, విద్యావంతులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిఎస్‌సి రాష్ట్ర నాయకులు డి.నరహరి, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విస్తృత స్థాయి పరిశోధనలు

హైదరాబాద్, జూలై 29,ప్రభాతవార్త: గట్‌మైక్రో బయోమ్‌పై జినోమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి పరిశోధనలు జరుగుతున్నాయని ట్రూత్‌ల్యాబ్ వ్యవస్థాపకులు డాక్టర్ గాంధీ అన్నారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ మానవుని శరీరంలో కోట్లానుకోట్ల బ్యాక్టీరియా కణాలు ఉంటాయని శరీరానికి ఉపయోగకరమైన మంచి బ్యాక్టీరియా చెడు బ్యాక్టీరియాలు ఉంటాయన్నారు. శరీరంలో కలిగే పలువ్యాధులకు వీటిస్థాయిలో కలిగిన అసమతుల్యతలే కారణం అని పరిశోధకులు కనుగొన్నారని పేర్కొన్నారు. శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పెంపొందించి శరీరంలో ఏర్పాడే వ్యాధుల నివారణకు జినోమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా విస్రత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. గట్ మైక్రో బయోమ్ సహకారంతో పార్కిన్సన్, ఆటిజం, డెర్మటాలజీలోని పలు రోగాలకు పరిష్కారాలు కనుగోనేందుకు దోహదం చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఆవిధానంపై విస్రతస్తాయి పరిశోధనలు జరగాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో జినోమ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కనకభూషణం, రూమటాలజీ వైద్యులు డాక్టర్ శరత్ చంద్రమౌళి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9,10 తేదీల్లో జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీలు

టోర్నీ పోస్టర్, షీల్డ్‌లను ఆవిష్కరిస్తున్న సినీహీరో సుమన్, కరాటే రాజు తదితరులు

హైదరాబాద్, జూలై 29,ప్రభాతవార్త: సెప్టెంబర్ 9,10తేదీల్లో సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీలను నిర్వహిస్తున్నటులన కరాటే గ్రాండ్ మాస్టర్ రాజు తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సినీహీరో సుమన్ చేతులమీదుగా టోర్నిపోస్టర్, షీల్డ్‌లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుమన్ మాట్లాడుతూ ప్రతి మనిషి ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. సమాజంలో అందరూ ఒకే తరహాలో ఉండరని కరాటే నేర్చుకోవడం అవసరమన్నారు. కరాటే మాస్టర్ రాజుకు వేలాదిమంది శిష్యులు ఉన్నారని ఈకార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహిస్తారన్నారు. పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా అందరూ కరాటే నేర్చుకోవాలని ఆయన కోరారు. ఈసందర్భంగా హీరోసుమన్‌ను కరాటే అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. ఈకార్యక్రమంలో ఈగడి ఎళ్లప్ప, కృష్ణగౌడ్, రవి, నాగేశ్వర్‌రావు, నరేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా మొహరం : క్రిషాంక్, జంపన

బోయిన్‌పల్లి మొహరం వేడుకల్లో మన్నెక్రిషాంక్, జంపనప్రతాప్ తదితరులు

అడ్డగుట్ట, జూలై 29 ప్రభాతవార్త: హిందు, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహునంగా మొహరం ప్రతీకగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నెక్రిషాంక్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు తెలిపారు. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కంటోన్మెంట్‌లోని బోయిన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు జరుపుకునే మొహరం వేడుకలు కులమతాలకు అతీతంగా పాల్గొంటారన్నారు. ఈ క్యాక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు నజీర్, అమర్, పహీం, చోటు, హిలియాస్ పాల్గొన్నారు.

మాజీమంత్రి మూల ముఖేష్‌గౌడ్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి.రాజాసింగ్, ఈ చిత్రంలో బిజెపి నాయకులు ఎం.విక్రమ్‌గౌడ్, కుటుంబ సభ్యులు

కులాలను రెచ్చగొడుతున్న మెదీ ప్రభుత్వం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, జులై 29, ప్రభాతవార్త : దేశంలో మోదీ ప్రభుత్వం కులాలను మతాలను రెచ్చగొట్టి అమాయకులైన ప్రజల ప్రాణాలను తీస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ ఘటనకు నిరసనగా కూకట్‌పల్లిలో 3వేల మంది క్రిస్టియన్‌ల ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం చాలా ప్రశాంతంగా ఉండేదని అన్ని కులాలు అన్ని మతాలవారు ప్రశాంతంగా జీవించేవారని అలాంటి ప్రజలను బిజెపి ప్రభుత్వం ఏర్పడిన 9ఏళ్ళలో కులాల మధ్య, మతాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చులు పెట్టి రెచ్చగొట్టి విభేదాలు తీసుకువస్తున్నారని ఆరోపించారు. మణిపూర్‌లో చర్చీలను కూల్చివేయడం క్రిస్టియన్‌లను బట్టలు లేకుండా రోడ్లపై నగ్నంగా నడిపించడం క్రిస్టియన్‌లను చంపేయడం చాలా బాధకరమైన విషయం అని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ అల్లర్ల విషయంలో కేంద్రం జోక్యం చేసుకుని ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, కూకట్‌పల్లి క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు డేవిడ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి : రామక్రిష్ణ

వ వార్డు జయనగర్‌లో బస్తీబాటలో ప్రసంగిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, జూలై 29 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధి జరుగుతుందని, కంటోన్మెంట్‌కు సిఎం కేసిఆర్ ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదని బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. శనివారం 1వ వార్డు జయనగర్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం పనులను బిజెపి నేతలు బి.ఎన్.శ్రీనివాస్, బానుక మల్లికార్జున్, సుష్మిత, బాణాల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల కోసం తాము చేపడుతున్న ఉద్యమాలతోనే రూ.46 కోట్లు తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లీడర్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అథ్‌వాలే మైనార్టీ సెల్ ప్రసిడెంట్‌గా మహ్మద్ ఫయాజ్

బేగంపేట జులై 29,ప్రభాతవార్త : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అథ్‌వాలే తెలంగాణా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రశిడెంట్ గా బేగంపేట పాటి గడ్డకు చెందిన మహ్మద్ ఫయాజ్ ను నియమిస్తూ ఆ పార్టీ నేషనల్ సెక్రటరీ పేరం శివనాగేశ్వరరావు గౌడ్ నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా మహ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు పార్టీకి నమ్మకంతో సేవలు అందించానని, తనపై నమ్మకాన్ని ఉంచి బాధ్యతలు అప్పగించిన రాంధాస్ అథ్‌వాలే, పేరం నాగేశ్వరరావు గౌడ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. రానున్న రోజుల్లో తెలంగాణా రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేసారు. తనతో పాటు రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రశిడెంట్ గా మద్దిశెట్టి సామేలు, ఓబీసీ ఛైర్మన్‌గా నియమితులైన దేశగోని సంపత్ కుమార్ గౌడ్‌లకు మహ్మద్ ఫయాజ్ అభినందనలు తెలియజేసారు.

దాశరథి, సినారెల విగ్రహాలు ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలి

తెలంగాణ పంచాయితీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, జూలై 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ కవులైన దాశరథి కృష్ణమాచార్య, సీ.నారాయణరెడ్డిల విగ్రహాలు ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలని తెలంగాణ పంచాయితీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం సీ.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం గవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాటి నిజాం పాలనపై ధిక్కార స్వరంతో తన రచనలతో, పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేసిన గొప్ప కవి దాశరథి అన్నారు. అదే విధంగా జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, సాహితీవేత్త, సినీ గేయరచయిత అయిన సీ.నారాయణరెడ్డి తన రచనలతో ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఇటువంటి మహనీయుల విగ్రహాలను భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 1980 లో ఓయూలో విద్యార్థి సంఘానికి నాయకుడిగా తాను ఉన్న సమయంలో ఆ యూనియన్‌కి సలహాదారుగా సీనారే ఉండి, ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

అభివృద్ధిలో బండ్లగూడను అగ్రభాగంలో నిలుపుతున్నాము

మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ఆరో వార్డులో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, జూలై 29 ప్రభాతవార్త : అభివృద్ధిలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను రంగారెడ్డి జిల్లాలోనే అగ్రభాగంలో నిలుపుతున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్‌లోని 6.వ, వార్డులోని 60.ఫీట్ల రోడ్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేసేందుకు శక్తివంచన లేకుండా కష్ట పడుతున్నామని తెలిపారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చొరవతోనే వేగంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పివిఎన్ఆర్ బ్రిడ్జి పిల్లర్ నెంబర్ 213.నుంచి రిచ్‌మండ్ విల్లాస్ వరకు 2.కిలో మీటర్ల దూరం రూ.10.కోట్లతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజి, మంచినీటి వసతులుంటే ఆ ప్రాంతంలోని భూములకు ధరలు పెరుగుతాయని, ప్రజలు ఆనందంగా ఉంటారని తెలిపారు. కాంట్రాక్టర్‌లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడేది లేదని మేయర్ హెచ్చరించారు. గత వారం రోజులుగా వర్షాల కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పని చేసే వారికి పట్టం కడితేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వచేనచ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో అసెంబ్లీకి పంపించాలని మహేందర్‌గౌడ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఇ సత్యనారాయణ, ఎఇఇ మురళీకృష్ణ, సీనియర్ నాయకలు పాపయ్య యాదవ్, హఫీజ్‌ఖాన్, నాయకులు సుమన్‌గౌడ్, నదీం, షఫీ, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

బక్స్‌డ్రైన్ పనుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదు

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పెంటనోళ్ల రవి కుమార్

విశ్వరూప మహాసభకు ఉప్పెనలా తరలిరండి

-ఎమ్మార్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జీ రవి కుమార్

నందిగా జూలై29,ప్రభాతవార్త : ఎస్సి వర్గీకరణ కోసం 29 సంవత్సరాలుగా కొనసాగుతున్న పోరాటం చివరి దశకు చేరుకుందని ఆగస్టు 2వ వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభకు ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నాయకులంతా ఉప్పెనలా తరలివచ్చి వియజవంతం చేయాలని షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ,పిలుపునిచ్చారు.శనివారం నందిగామ మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ నందిగామ మండల అధ్యక్షుడు కార్మార్ సాయి మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెంటనోళ్ల రవి కుమార్ మాట్లాడుతూ....ఎమ్మార్పిఎస్ జాతీయ ఉద్యమనేత, ఎమ్మార్పిఎస్ ,ఎంఎస్‌పి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు.మాదిగ ఉపకులాలు, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం జరిగే విశ్వరూప మహాసభకు మాదిగ ఉపకులాలు,మండల స్థాయి గ్రామ స్థాయి నాయకులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో ఎమ్మార్పిఎస్ ,ఎంఎస్‌పి షాద్‌నగర్ నియోజకవర్గం నాయకులు అశోక్ మాదిగ,బొమ్మగల రమేష్,మండల సలహదారుడు బొమ్మగల శివ,కంగర శేఖర్,మహేందర్,శివ,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

అన్నోజిగూడ పల్లె దవాఖానకు జాతీయస్థాయిలో గుర్తింపు

ఉత్తమ దవాఖానగా గుర్తింపు పొందినందుకుగాను వైద్య సిబ్బందికి శాలువా కప్పి సత్కరించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జూలై 29, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ పల్లె దవాఖానా జాతీయ స్థాయిలో రోగులకు వైద్యసేవలు అందించడంలో ఉత్తమ స్థానంలో నిలిచిందని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో గుర్తింపు పొందడంతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినందుకుగాను శనివారం చైర్మన్ ఆస్పత్రి వైద్య సిబ్బందికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆస్పత్రి నిర్మాణానికి దాదాపు 30 లక్షల నిధులు వెచ్చించినట్లు తెలిపారు. ఆస్పత్రికి కావాల్సిన అన్ని వసతులు కల్పించామని తెలిపారు. రోగులకు ఉత్తమ సేవలు అందించడంతో పాటు రోగులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోనే ఉత్తమ పల్లె దవాఖానగా పేరు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి వైద్యసిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది సేవలను మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ కొనియాడారు. చైర్మన్ వైద్య సిబ్బందికి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీశేఖర్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, నారపల్లి ఆస్పత్రి డాక్టర్ శోభన, పల్లె దవాఖాన డాక్టర్ సుదీష్ణ, కారుణ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎఎన్ఎం. నాగమణి, ఆశవర్కర్లు రజిత, నలిని, పద్మ, సబిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 3న తాండూరుకు మందకృష్ణమాదిగ

సన్నాహాక సమావేశంలో పాల్గొన్న నాయకులు

తాండూరు, జూలై 29, ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆగస్టు 3న తాండూరుకు రానున్నట్లు ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కె.మల్లికార్జున మాదిగ తెలిపారు. శనివారం తాండూరులో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మల్లికార్జున మాదిగ మాట్లాడుతూ.. ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్ కేంద్రంగా జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం కోసం వచ్చే నెల ఆగస్టు 3న తాండూరులో నియోజకవర్గ స్థాయి సన్నాహక సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వివరించారు. తాండూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న మాదిగ, ఉప కులాల నాయకులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మెట్ల ఆశన్న, వివిద మండలాల అధ్యక్షులు, నాయకులు బి.కృష్ణ, స్వామిదాస్, మహేందర్, ప్రకాష్ మాదిగ, చంద్రప్ప, బలరామ్, జుంటుపల్లి వెంకట్, విజయ్‌కుమార్, మల్లేశం, జాను, నరేష్, అంజి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మనవత్వాని చాటిన పంచాయతీ సభ్యుడు బోడంపాటి

షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కూలిపోతే మానవత్వంతో తన వంతు సహాయంగా పంచాయతీ సభ్యుడు బోడంపాటి రవీందర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. తమకు మనోధైర్యం కలినపంచారని మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ గ్రామానికి చెందిన నిరుపేద బాధితులు తెలిపారు. శుక్రవారం నాడు ఆయన గ్రామంలోని మాజీ ఎంపీటీసీ స్వర్గీయ మధుసూధన్‌రెడ్డి తనయుడు వార్డు సభ్యుడు రవీందర్‌రెడ్డి కూలీన ఇండ్లను పరిశీలించి బాధితులకు ఆర్థిక సహాయం అందించారని చెప్పారు.

చీర్యాల నాటికన్ చెరువుకు పూజలు

కీసర,జులై29,ప్రభాతవార్తః శ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి దేవస్థానం ముందు ఉన్న నాటికన్ చెరువు నిండి అలుగు పారడంతో శనివారం మండల ఎంపిపి దంపతులు మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణలు వేద పండితులతో కలిసి గంగపూజను చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వర్షాలు పడటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.ఎల్లప్పుడూ రైతులు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల నాటికన్ చెరువుకు గంగపూజలు చేస్తున్న దృశ్యం

పండగ సాయన్నకు నివాళులర్పిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,తదితరులు

సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా పండగ సాయన్న జయంతి

నందిగామ జూలై29,ప్రభాతవార్త : మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో నిజాం నిరంకుశ పాలనపై ఎదురోడ్డి పోరాడిన పండగ సాయన్న జయంతి వేడుకలను ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మేకరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డిలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎం.విఠల్, పిట్టెల రాములు, నీరటి చందర్,ఈట మల్లేష్,కావలి నరేష్, మంకాల శ్రీశైలం,గడ్డమీది యాదయ్య,కోడిచెర్ల యాదయ్య, పి.రాములు, నీరటి అశోక్,తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) : సాయుధ పోరాట యోధుడు దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన పండగ సాయన్న ముదిరాజ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలోనే మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఇసారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పండుగల సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సామాన్య ప్రజల కోసం చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం సీనియర్ నాయకుడు అందెబాబయ్య, మాజీ ఎంపీటీసీ కావలి యాదయ్య, నాయకులు కోమల్ బండ శ్రీశైలం, శంకర్, చంద్రశేఖర్, గండేటి వేణుగోపాల్, గుంటి నరేందర్, పటేల్ ప్రభులింగం, శరత్, కె.సుధాకర్, మొద్దు రాఘవేందర్, ఎల్లయ్య, ఇసారి లింగం పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడలో..

జిల్లెడు చౌదరిగూడ, జులై 29,(ప్రభాతవార్త): పేద ప్రజల పట్ల ఎనలేని ప్రేమ కలిగి ఉన్న వ్యక్తి పండుగల సాయన్న అని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో పండుల సాయన్న 134వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగల సాయన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ పండుల సాయన్నకు క్రీడలపై ఎంతో మక్కువ వుండేదని అన్నారు. అప్పట్లో అగ్రవర్ణాల వారు ఇబ్బందులకు గురి చేసిన ఏ మాత్రం పట్టించుకోకుండ పేదల పక్షాణ నిలిచాడాని అన్నారు. పెద్దవాడిని కొట్టి పేదవాడికి పెట్టాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగాడని అన్నారు. పండుల సాయన్న చరిత్రను అందనికీ తెలియజేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు యాదయ్య, సత్యం, నర్సింహులు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సండుగ సాయన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు

ప్రెస్ క్లబ్‌కు నిధులు కేటాయిం చిన ఎమ్మెల్యేను పూల గుచ్చం ఇచ్చి సన్మానిస్తున్న నందిగామ జర్నలిస్టులు

అంజన్న మీ మేలు మరవలేమన్నా..!

ప్రెస్‌క్లబ్‌కు నిధులు కేటాయించడం పట్ల హర్షం

ఎమ్మెల్యేను సన్మానించిన పాత్రికేయులు

నందిగామ జూలై29,ప్రభాతవార్త : అణుక్షణం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌ను శినివారం నందిగామ మండల రిపోర్టర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. షాద్‌నగర్ నియోజవర్గంలోని 6 మండలాలకు రూ.2కోట్ల నిధులు మంజూరు చేయడంపట్ల హార్షాతిరేకం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా ఎదురుచూసిన కళ నెరవేరిందని ఎమ్మెల్యే జర్నలిస్టులపై చూపిన చొరవ వెలకట్టలేనిదని సంబర పడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే స్వగృహమైన ఎక్లాస్‌ఖాన్‌పేటకు వెళ్లి పూల బొకేలు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఎన్నో ఏళ్లుగా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన రక్తలుగా పనిచేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేను నందిగామ మండల పాత్రికేయులు మొరపెట్టుకున్నారు. పాలకులు మారినా ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదిఏమైన నిలువనీడ కోసం ప్రెస్ క్లబ్‌ల ఏర్పాటుకు నిధులు కేటాయించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని తెలుపుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మానకార్యక్రమంలో టియుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు దార యాదయ్య, కరుణప్ప, ఇప్పలపల్లి బాలు, ఎదిరే శ్రీహరిగౌడ్, జంగ చందు, సందీప్, నీరటి.అశోక్, ఆగ్గ.వెంకటేష్‌గౌడ్, శివాగౌడ్, రాజ్‌కుమార్, మారుతి, కోర్న. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కూలీన ఇండ్లను చూసి చలించిన వీర్లపల్లి

- బాధితులకు నగదు, నిత్యావసర వస్తువులు అందజేత

కూలీన ఇండ్లను పరిశీలిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) : తుపాన్ తాకిడికి కూలీపోయిన ఇండ్లను చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ బాధితులకు నగదుతో పాటు నిత్యావసర వస్తువులను అందజేశారు. శనివారం ఆయన మండల కాంగ్రెస్‌నాయకులతో పాటు కలిసి మండల కేంద్రం, మహాదేవ్‌పూర్, చంద్రాపూర్, బైరంపల్లి, సోమారంపాడ్ గ్రామాలల్లో పర్యాటించి కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. బాధితులకు రూ.5వేల చొప్పున నగదు, నిత్యావసర వస్తువులను అందజేసి కాంగ్రెస్ పార్టీ పేదల కోసం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అధ్యక్షురాలు గూడెం వజ్రమ్మ, నాయకులు మల్లేష్‌గౌడ్, అంజిరెడ్డి, బోరిగ నరేందర్, రమేష్, బేరిగ రవి, యాదయ్య, కృష్ణ, రఘు, మహేందర్, జితేందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

ఆమనగల్లు, జూలై29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కల్వకుర్తి టీడీపీ కన్వినర్ అందేకర్ యాదిలాల్ అన్నారు. భారీ వర్షాలకు రైతులే కాకుండా సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆదుకోవడంలో ప్రభుత్వం తాత్సర్య ధోరణి ప్రదర్శించకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమనగల్లు మండల కేంద్రంలో శనివారం యాదిలాల్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కురిసిన వర్షాలు ప్రజలను అతలాకుతలం చేశాయని, సర్వం కోల్పోయిన అనేక కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని యాదిలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణ, ఆస్థి, పంట నష్టాలతో ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, పంటలు కోల్పోయిన రైతులకు పంటనష్టపరిహారం, ఇళ్ళు, ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలన్నారు. వర్షం ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని, పాఠశాలలను తెరిచే ముందు వాటి స్థితిగతులను పరిశీలించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే టీడీపీ ఆధ్వర్యంలో ఆంధోళనలు సైతం చేస్తామని యాదిలాల్ హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కాలె మల్లయ్య, చలిచీమల పెంటయ్య తదితరులు ఉన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ కన్వినర్ యాదిలాల్

జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న యువసేన సభ్యులు

ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన యువసేన సభ్యులు

తాండూరు, జూలై 29, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరులో రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో అభిమానంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపివేశారని.. ఫెక్సీలను చింపిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలసి శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాండూరులో శాంతి భద్రతలను ఫరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. బిసి సామాజిక వర్గం నాయకులపై జరుగుతున్న దాడులను వారు ఎస్పీకి వివరించారు. ఆయితే, ఈ విషయంపై పోలీసు విచారణ నిమిత్తం ఫిర్యాదును కోర్టు అనుమతి గురించి పంపడం జరిగిందని, కోర్టు అనుమతి రాగానే ఫిర్యాదుపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వివరించారు. ఎస్పీని కలిసిన వారిలో శుభప్రద్ యువసేన అధ్యక్షులు భాను ప్రసాద్, సభ్యులు కుర్వ బాలు, రాముగౌడ్ , విజయ్, నరేష్‌గౌడ్, చందు, సచిన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

పార్టీలో చేరికల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం టేకులపల్లి, ఉత్తరాశిపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ టంగూటూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న నాయకులకు బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, భూపాలాచారిలు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ... గ్రామగ్రామానా బీజేపీ పార్టీ బలపడుతుందని, అందరు సమిష్టిగా పార్టీ ఉన్నతికై కృషి చేయాలని వారు నాయకులకు, పార్టీ కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ అవినీతి, కుటుంబ పాలనను అంతం చేయుటకు యువత ముందుకు రావాలని, తెలంగాణ ప్రజానీకాన్ని తప్పుడు వాగ్దానాలతో మభ్యపెడుతూ, మోసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నా పరిస్థితిని గమనిం చాలని వారు అన్నారు.ఆ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షుడు కొమరబండ శ్రీశైలం, పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నరసింహాగౌడ్, మహేందర్‌రెడ్డి, పసుల నర్సింహ్మాయాదవ్, చేగు సుధాకర్‌అప్ప, నాగరాజు చారి, మఠం ఋషికేష్, సీనియర్ నాయకుడు శ్యాంసుందర్‌రెడ్డి, శంకర్, ఆశోక్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం: టీఎస్సీపీఎస్ఈయూ

పోస్టర్‌ను విడుదల చేస్తున్న టీఎస్సీపీఎస్ఈయూ నాయకులు

షాద్‌నగర్, జూలై 29, (ప్రభాతవార్త) : ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షన్ సాధించడమే లక్ష్యంగా చేపట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర నేడు జిల్లాకు రానుండటం వల్ల ఆ యాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయులు హాజరు కావాలని టీఎస్సీపీఎస్ఈయూ నాయకులు శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వారు సంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆదివారం ఉదయం 11.30 గంటలకు షాద్‌నగర్ పట్టణానికి సంకల్ప యాత్ర చేరుకుంటుందని, పట్టణంలోని సాయిబాబా ఆలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ ర్యాలీలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుందని, అందరూ భాగస్వాములై యాత్రను దిగ్విజయం చేసి ప్రభుత్వానికి తెలిసేలా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శన్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ ఆశోక్‌కుమార్, జిల్లా నాయకులు జైపాల్‌రెడ్డి, మహేష్, షాద్‌నగర్ మండల అధ్యక్షుడు జగన్, శ్రీశైలం, మహిళ అధ్యక్షురాలు వీరమని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు, పిల్లలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో శనివారం సామాజిక కార్యకర్త మహ ్మద్ అబ్దుల్‌ఖయ్యామ్ ఆధ్వర్యంలో రోగులకు, పిల్లలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మొహర్రం మాసం సందర్భంగా ఇమామ్ హసన్ హుస్సేన్ జ్ఞాపకార్థం మైసమ్మగుట్టకాలనీలో పిల్లలకు బ్రెడ్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, జ్యూస్‌లు అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి

తలకొండపల్లి జూలై29,ప్రభాతవార్త : హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని పలువురు ఎమ్మార్పిఎస్,ఎంఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శనివారం తలకొండపల్లి మండలంలో ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభపై ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఇంచార్జీ శ్రీకాంత్ మాదిగ ,జిల్లా కో కన్వీనర్ పోతుగంటి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.... మాదిగల న్యాయంమైన,రాజ్యాంగ బద్ధమైన చిరకాల కోరికైనా షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వర్గీకరణ పైన మౌనాన్ని పట్టిస్తున్యాని వర్గీకరణ వ్యతిరేకులకు రాజకీయంగా బుద్ధి చేప్పే రీతిలో కానీ విని ఎరుగని రీతిలో హైదరాబాద్ కేంద్రంగా మాదిగల విశ్వరూప మహాసభ ఆగస్టు రెండో వారంలో జరగనుందని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కో కన్వీనర్లు పోతుగంటి కృష్ణ ,తుడుం కిరణ్,ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జీ పోతుగంటి శ్రీకాంత్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కిరణ్,ప్రధాన్య కార్యదర్శి అనిల్ ,ఎంఎస్ఎఫ్ గ్రామ అధ్యక్షుడు పవన్ ,సురేష్,శివరాజ్,భాస్కర్, అనిల్,శ్రీకాంత్,రాజు,కుమార్,కిరణ్,ప్రహ్లాద్,సాయికిరణ్,కుమార్, మల్లేష్,మహేష్,సన్నీ,రాకేష్,అనిల్ ,కృష్ణ,శివ,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో కూలిన ఇండ్ల పరిశీలన

కూలిపొయిన ఇండ్లను పరిశీలించిన తహసీల్దార్,నాయకులు

తలకొండపల్లి జూలై29,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్‌లో గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిపోయిన ఇళ్లను శుక్రవారం తహసీల్దార్ కృష్ణతో కలిసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుత వర్షాకాలంలో కూలిపోయిన లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.మట్టి ఇండ్లను పురాతన పాడుబడిన ఇండ్లలో ఉండకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్ కుమార్,వార్డు సభ్యుడు యాదయ్య, నాయకులు ఆరిఫ్, భాస్కర్, మోహన్ లాల్,శ్రీను,సుధాకర్, శ్రీశైలం, సుల్తాన్,బాల్ చెన్నయ్య,కారోబార్ రవి,గ్రామస్థులు ఉన్నారు.

పంచాయతీ ముద్దు..మున్సిపాలిటీ వద్దు

మోకిల తండ ప్రజల ఆందోళన

గ్రామ పంచాయతీ ముద్దు, మున్సిపాలిటీ వద్దు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించిన మోకిల తండ ప్రజలు

శంకర్‌పల్లి, జూలై 29 ప్రభాతవార్త: తమకు గ్రామ పంచాయతీలే ముద్దు, మున్సిపాలిటీ వద్దని అంటూ మోకిల తండ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ప్రజలు ర్యాలీ నిర్వహించి మోకిలను మున్సిపాలిటీ చేయవద్దని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు నివవాసం ఉంటాయని, వారికి పూట గడవడమే చాలా ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. మున్సిపాలిటీ చేసే ఆ పరిధిలోని ప్రతి ఇల్లుకు అనుమతి ఉండాలని లేని పక్షంలో వాటిని కూల్చి వేస్తారని, ఆ కారణంగా పేద కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందని వారు భయాందోళన వ్యక్తం చేశారు. పంచాయతీలను మున్సిపాలిటీలో కలుపకుండా అంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ వద్దు పంచాయతీలే ముద్దు అనే నినాదంతో ముందుకెళదామని ఈ ర్యాలీ సందర్భంగా ప్రజలు నినదించారు. మున్సిపాలిటీల్లో లక్షలు పోసి అనుమతులు తెచ్చుకోవాలంటే పేద కు

టి30, టి60 టికెట్లను ప్రయాణికులను అందజేస్తున్న డిఎం సుధ

రోడ్లు బాగుంటే అన్ని రూట్లలో బస్సులు నడిపిస్తాం

-నర్సాపూర్ డిపో మేనేజర్ సుధ

కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త: జిల్లాలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు అందుబాటులో ఉండటంతో నర్సాపూర్ డిపో నుంచి అన్ని గ్రామాల్లో రోడ్డు మార్గం ఉంటే తప్పకుండా బస్సులను నడిపిస్తామని డిఎం సుధ అన్నారు. నూతనంగా డిఎం పదవీ బాధ్యతలు చేప్పటి మొదటగా కౌడిపల్లి బస్టాండ్‌లో నిర్వహిస్తున్న బస్సుపాసు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం టి 30, టి 60 బస్సు టికెట్లను ఆమె ప్రారంభించి ప్రయాణికులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని మరా ్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసి యాజమాన్యం ప్రయాణికులు ఎగువ, దిగువ బస్సుచార్జిలను కాను ఒకేసారి టి 30 టికెట్‌ను రూ. 50లకు కోనుగోలు చేస్తే 30కిల్లో మీటర్ల వరకు ఉపయోగపడుతుందన్నారు. టి60 టికెట్‌ను రూ. 100 కొంటే 60 కిల్లో మీటర్ల వరకు ఎగువ, దిగువకు ఉపయోగించుకోవచ్చని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈమె తోపాటు ఆసిస్టెంట్ మేనేజర్ వీరాబాబు, పిఆర్వో రమేష్, నర్సాపూర్ సిస్టమ్ సూపర్ వైజర్ వెంకట్‌గౌడు, సిబ్బంది నాగరాజు గౌడు, పోచయ్య, భూమయ్య, బెస్ల శేఖర్, కౌడపల్లి బస్సుపాసు కౌంటర్ ఇంచార్జి శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులపై అవగాహన

సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం- హైదరబాద్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా శిబిరాన్ని డిప్యూటీ డైరెక్టర్ కిష్టారెడ్డి ఆదివారం ప్రారంభించారు. సహాయ సస్యరక్షణ అధికారి నీలారాణి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 వారాల పాటు పత్తి పంటలు వచ్చే చీడ పీడలపై సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి యొక్క పత్తి పంటలో ప్రస్తుతం ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందని నీలారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కుమారి స్రవంతి, రైతులు యాదయ్య, శ్రీకాంత్, పరశురాములు, రాములు తదితరులు పాల్గొన్నారు.

దోసపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

దోసపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కవిత

మనూర్, జూలై 29, ప్రభాతవార్త: మండలంలోని దోసపల్లి గ్రామంలో 20 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ కవిత సంజుకుమార్ శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత సంజుకుమార్ మాట్లాడుతూ 20లక్షల రూపాయల అభివృద్ధి పనులతో గ్రామం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. గ్రామానికి నిధులు మంజూరయ్యేలా సహకరించిన మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు హనుమత్‌పాటిల్, శివరాజ్ సంగ్‌శెట్టి రాజు, సంతోష్, బస్వరాజ్, యాదిగోడ తదితరులు పాల్గొన్నారు.

కేతకిలో ఆర్‌డిఓ వెంకటరెడ్డి పూజలు

శ్రీ కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఆర్‌డిఓ వెంకటరెడ్డి

ఝరాసంగం, జూలై 29, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ కతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం ఆర్‌డిఓ వెంకరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ వెంకరెడ్డి పాద ప్రక్షాళన చేసుకుని గర్భగుడిలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆర్‌డిఓకు ఆశీర్వచనాలుచేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ప్రధాన అర్చకులు బసయ్యస్వామి, దిలీప్‌కుమార్‌స్వామి,జ్యోషి మల్లికార్జున్ స్వామి, రికార్డు అసిస్టెంట్ వీరన్నర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం గ్రామస్తుల చిరకాల స్వప్నం నెరవేరబోతుంది

-నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం, జూలై 29 ప్రభాతవార్త:

కొల్చారం గ్రామస్తుల చిరకాల స్వప్నం నెరవేరబోతుందని, మండల కేంద్రమైన కొల్చారం నుండి కొంగోడ్ వరకు బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని, టెండర్ ప్రక్రియ సైతం పూర్తయిందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామ సర్పంచి ఉమా రాజాగౌడ్‌తో పాటు ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నాగురి మనోహర్‌లు కొల్చారం, కొంగోడ్ రోడ్డు అధ్వాన్నంగా ఉందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్పందించి రోడ్డు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వర్షాలు తగ్గుముఖం పట్టగానే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. అలాగే కొల్చారం గ్రామానికి చెందిన రైతు సార దుర్గయ్య పోడు భూమి పట్టా సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్పందిస్తూ పట్టా సర్టిఫికెట్ మంజూరు చేయాలని డీఎఫ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. పొలాన్ని సాగు చేసుకొని పంట పండించుకోమని రైతు దుర్గయ్యకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్, సర్పంచి కరెంటు ఉమా రాజాగౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నాగురి మనోహర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు దుర్గాప్రసాద్‌గౌడ్, కారోబార్ వడ్ల ప్రభాకర్, సంజీవరావు, చంటయ్య, పాండ్ర వెంకటేశం, షాకత్, దొంకెన మల్లయ్య, పోతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:

వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు నిండుకుండాల మారి అలుగులు పారుతున్నాయి. దీంతో కౌడిపల్లి మిని ట్యాంక్ బండ్(పెద్ద చెరువు)ని పరిశీలించడానికి ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. మత్స్యకారులు, ముదిరాజు సంఘం అధ్యక్షుడు భుజిరంపేట మల్లేశ్, ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల పాండుతో కలిసి పెద్ద చెరువులో గంగమ్మ తల్లికి పూలు, పసుపు, కుంకుమలతో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కౌడిపల్లి,కొల్చారం చెరువులను సందర్శించి, గంగమ్మకు పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. వానకాలం సీజన్‌కు సంబంధించి సాగు నీటికి కొదవలేదని రైతులు సుఖ సంతోషలతో ఉం డాలని గంగమ్మ తల్లిని వెడుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు బిఆర్ఎస్ మండల

కౌడిపల్లి మిని ట్యాంక్ బండ్ (పెద్ద చెరువు)లో గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుల దృశ్యం

యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణాగౌడు, నర్సాపూర్ మున్సిపాల్ కౌన్సిలర్ దుర్గప్పగారి ఆశోక్‌గౌడ్, వైస్ ఎంపిపి నవీన్‌గుప్తా, మహమ్మద్ నగర్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నం రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ననీన్‌రావు, కౌడిపల్లి ముది రాజ్ సంఘం నాయకులు డాక్టర్ దుర్గేష్, ఇట్టబోయిన పెద్దకిషన్, ఇ.లక్ష్మన్, కోడకంచి శ్రీనివాస్ గౌడ్, రాఖేష్ గౌడ్, నాగభూషణం, వరి గొంతం శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కొల్చారం గ్రామ అధ్యక్షులు గౌరిశంకర్, నాయకులు రాజుగౌడ్,

రేపు జహీరాబాద్‌లో రైతు సదస్సు

-హాజరు కానున్న కాంగ్రెస్ ప్రముఖులు

జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త: ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులు పడుతున్న పాట్లను పరిష్కారానికి ఈ నెల 31వ తేదీన పట్టణ శివారులోని పస్తాపూర్ ఎస్‌వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో రైతు సదస్సును నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సదస్సుకు ప్రతిపక్ష నాయకులు మల్లు, బట్టి విక్రమార్క, కిసాన్ సెల్ జాతీయ అధ్యక్షుడు సుక్పల్‌సింగ్ కైరా, ఉపాధ్యక్షుడు కొండడరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపిలు హాజరవుతున్నారన్నారు. సదస్సులో చెరుకు రైతుల బకాయి బిల్లులు, చక్కర కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించడం, ధరణితో కలిగే ఇబ్బందులను పరిష్కరించడం, పేదల పోడుభూములకు పట్టాల పంపిణి, ఎఫ్ పేరుతో పేదల భూములను ప్రభుత్వం గుంజుకోవడం, నిమ్జ్ బాధితులకు 2013 చట్టం ప్రకారం మార్కెట్ విలువ ప్రకారం 4 అంతలు నష్టపరిహారం అందించడం, భూమి కోల్పోయిన రైతులకు నీమ్జ్‌లో ఉద్యోగాలు ఇప్పించడం తదితర డిమాండ్‌లతో సదస్సును నిర్వహించనున్నట్లు వివరించారు. రైతు సదస్సుకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు సూచించారు. కార్యక్రమం అనంతరం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

ఎంపిపి, జడ్‌పిటిసి

మర్కుక్, జూలై 29 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా మారిందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు అన్నారు. మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి గణేష్‌కు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.50వేల చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చేరి అధిక మొత్తంలో ఖర్చుచేసి ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉచితంగా హెల్మెట్ల పంపిణీ

దుబ్బాక, జూలై 29, ప్రభాతవార్త: దుబ్బాక పట్టణంలో పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బందికి కోమటిరెడ్డి రాజినికాంత్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజీనికాంత్‌రెడ్డి, సిఐ మున్నూరు కృష్ణ, సిఐ బత్తుల మహేందర్, ఎస్ఐలు రంగరాజులు కలసి శనివారం ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు రాజిని కాంత్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లె ప్రయాణికులు చాల వరకు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలుకోల్పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివరణలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించడం జరుగుతుందన్నారు. గత కొద్ది రోజులుగా మండలంలో అనేక మంది యువకులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హెల్మెట్లను పంపిణీ చేయ్యడం జరుగుతుందన్నారు.

దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో అనేక మంది యువకులు తమ విలువైన ప్రాణాలు కోల్పోతు న్నారన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ సినియర్ నాయకుడు రొట్టె రాజమౌళి పంతులు, రఘోత్తం పల్లి సర్పంచ్ రెడ్డి దేవి రెడ్డి, నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

పస్తాపూర్ బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త: పట్టణ శివారులోని పస్తాపూర్ బైపాస్ రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురైన క్షతగాత్రులను డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. బైపాస్‌రోడ్డులో వెళుతున్న ద్విచక్ర వాహనం, డీసిఎం ఢీకొనడంతో ప్రమాదానికిగురైన వ్యక్తులను చూసి అటు వెళుతున్న డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ వెంటనే 108కు సమాచారం అందించి గాయపడిన వ్యక్తికి సిపిఆర్ చికిత్సలు అందించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించేలా శివకుమార్ తగు చర్యలు తీసుకుని మానవత్వాన్ని చాటుకున్నారు. గాయపడిన వ్యక్తి పరిస్థితి విషయమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటను డిసిఎంఎస్ చైర్మన్ స్పందించిన తీరుపై ప్రజలు అభినందిస్తున్నారు.

మెటల్‌కుంట రోడ్డును పరిశీలించిన అందోలు ఎమ్మెల్యే

జోగిపేట, జూలై 29,ప్రభాతవార్త: అందోలు నియోజకవర్గంలోని పలు రోడ్లను శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్ ఆర్‌ఆండిబి అధికారులతో కలిసి పరిశీలించారు. శనివారంనాడు వట్‌పల్లి మండలం మెటల్‌కుంట-అల్లాదుర్గం రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉండటంతో దీనికి మరమ్మతులు కాకుండా కొత్త రోడ్డు నిర్మాణానికి కొత్త ప్రతిపాదనలు తయారుచేసి వెంటనే టెండర్లు పిలవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి ఆర్‌అండ్‌బి ఎస్ఇ వసంతనాయక్‌తోపాట మిగతా అధికారులు ఉన్నారు.

నూతన ఎస్ఐకి సన్మానం

జగదేవ్‌పూర్, జూలై 29 (ప్రభాతవార్త): మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కొద్ది కాలంగా ఎస్ఐగా విధులు నిర్వహించిన కృష్ణమూర్తికి సిఐగా పదోన్నతి రావడంతో జగదేవ్‌పూర్ నూతన ఎస్ఐగా చంద్రమోహన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం నూతన ఎస్ఐ చంద్రమోహన్‌ను, సిఐగా పదోన్నతి పొందిన కృష్ణమూర్తిని జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, బిసి రత్న అవార్డు గ్రహీత రాగుల రాజు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కారక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐ, సిఐలను సన్మానిస్తున్న రాగుల రాజు

ఆసరా పింఛన్లు వెంటనే అందజేయాలి : కౌన్సిలర్

రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త: ఆసరా పించన్లకోసం బాధితుల ఎదురుచూపులు చూస్తున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్స్ ఉంటే తప్ప పెన్షన్లను ఇవ్వడం లేదని కౌన్సిలర్ అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భర్త చనిపోయిన వితంతువులకు పింఛన్లు ఇవ్వడం అనేది నిరంతర ప్రక్రియ అని, బాధితురాలికి భర్త చనిపోయిన మరో నెలకు లేదా రెండు నెలలలోగా రావాల్సి ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలక్షన్స్ ఉంటే తప్ప పెన్షన్లు రావడం లేదని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రం ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇస్తున్నారని, రెండు దఫాలుగా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎంతో వ్యతిరెఖంతో ఉన్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమని, పూర్తి మెజార్టీతో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే లబ్దిదారులకు ఆసరా పెన్షన్లు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

125వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త: రామాయంపేట పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 125 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ ఇన్నిరోజులుగా దీక్షలు చేస్తున్నప్పటికి స్థానిక నాయకులు స్పందించకపోవడం బాధకరమన్నారు. ఇటువంటి నాయకులకు మేమెందుకు ఓట్లు వేసాం అని, ప్రజలు తిరగబడక ముందే డివిజన్‌పై స్పందించి వెంటనే డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా మీ కార్యాచరణ సిద్దం చేసుకోవాలని లేని పక్షంలో రామాయంపేట పట్టణ ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని వారన్నారు. అలాగే జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు పడాలంటే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా రామాయంపేట పట్టణాన్ని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త: రామాయంపేట మున్సిపాలిటి పరిధిలోని గోల్పర్థి గ్రామంలో రొయ్యల రాజవ్వ ఇటీవల మరణించగా ఆదివారం నాడు బిఆర్ఎస్ మున్సిపల్ పట్టణ శాఖ అధ్యక్షుడు గజవాడ నాగరాజు 5వేలు, స్థానిక కౌన్సిలర్ మల్యాల కవిత కిషన్ 3వేలు, సరాప్ శ్యామ్ రూ. 2 వేల మొత్తం 10 వేల రుపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పూర్తయిన రోడ్లు-ఆనందంలో ప్రయాణీకులు

పుల్కల్, జూలై 29, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ రోడ్డు నుంచి ఆయా గ్రామాలను కలుపుతూ నిర్మించిన 3 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం పనులు పూర్తవడంతో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిషత్ రోడ్డు నుంచి విఠల్‌నాయకన తండా, ధౌర్యా నాయక్ తండాలకు 60 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డు పనులు పూర్తయినాయి. ఆయా తండాల గుండా మండల కేంద్రానికి చేరుకునేందుకు రోడ్డు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆయా గ్రామాల నుంచి ప్రయాణం చేసే ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జహీరాబాద్ నుంచి ఘాణగాపూర్‌కు ప్రత్యేక బస్సులు

-జహీరాబాద్ డిపో మేనేజర్ రజని కృష్ణ

జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త: మహారాష్ట్రలోని ఘణగాపూర్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకునే భక్తులకు జహీరాబాద్ టిఎస్ ఆర్టీసి డిపో సువర్ణ అవకాశం కల్పించింది. ఈ నెల 31వ తారీఖున సాయంత్రం 6 గంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రజని కృష్ణ పేర్కొన్నారు. రాత్రి 9 గంటల వరకు బస్సు ఘణగాపూర్ క్షేత్రానికి చేరుకుంటుందన్నారు. ఉదయం 8 గంటలకు ఘణగాపూర్ నుంచి బయలు దేరి జహీరాబాద్‌కు ప్రయాణీకులను చేరవేస్తుందన్నారు. 210 రూపాయల చార్జీతో ప్రయాణీకులను ఘాణగాపూర్‌కు చేరుస్తామన్నారు. ఆగస్టు 1వ తారీఖున ఉదయం 9 గంటలకు ప్రత్యే డిలక్స్ బస్సును ఘణగాపూర్‌కు నడపనున్నట్లు పేర్కొన్నారు. డీలక్స్ బస్సులో ప్రయాణానికి ముందస్తుగా టికెట్లను జహీరాబాద్ డిపోలో రిజర్వు చేసుకోవచ్చన్నారు. జహీరాబాద్ నుంచి ఘణగాపూర్‌కు 250 రూపాయల చార్జీ ఉంటుందన్నారు. అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

జోగిపేట, జూలై 29, ప్రభాతవార్త: అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు శనివారం బిఆర్ఎస్‌లో చేరారు.రాయికోడ్ మండలం మహాబత్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాజుల జైపాల్, చాకలి పాండు, సాలె శ్రీనివాస్, మేతరి రవి, కుమ్మరి సూధాకర్, బర్దిపూర్ మల్లేష్‌లకు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోక ఆహ్వానించారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

ఘనంగా మోహర్రం ఉత్సవాలు

ఎల్గోయిలో ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఝరాసంగం, జూలై 29, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు, మతసామరస్యాలకు ప్రతీకగా నిలిచే మోహరం(పీర్ల పండగ) ఉత్సవాలు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఎల్గోయి గ్రామంలో నిర్వహించిన పీర్ల జాతరకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హాజరై పీర్లకు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, ఆత్మ కమిటి చైర్మన్ పెంటరెడ్డి, సర్పంచ్ ఎం.ప్రకాశ్‌పాటిల్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు విజేందర్‌రెడ్డి, నాయకులు ప్రభు పాటిల్ అజీజ్, సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరు మండలంలో...

చౌటకూరు, జూలై 29, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శనివారం మోహరం వేడుకలను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ప్రతిష్టించిన పీర్లను, దూద్‌పీర్‌లను యువకులు నృత్యాలు చేస్తుండగా, చిన్నారులు కేరింతల మధ్య ఊరేగించారు. మోహరం వేడుకల్లో కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని పీర్లను దర్శించుకున్నారు. గ్రామం నుంచి వలస వెళ్లిన ప్రజలు మోహరంను పురష్కరించుకుని గ్రామాలకు చేరుకుంటారని ఉత్సవ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. గ్రామంలో ప్రతిష్టించిన బి ఫాతిమా పీర్‌ను చూసేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజల పెద్ద సంఖ్యలో చేరుకుని పీర్‌కు దట్టీకప్పి మొక్కులు చెల్లించుకున్నారు. పీర్ల ముందు మహిళలు బతుకమ్మ ఆడుతూ బి పాతిమా పేరుపై పాటలను ఆలపిస్తూ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంతో పాటు సింగూరు, పోచారం, ముద్ది మాణిక్యం, లక్ష్మీసాగర్, గుండ్లూర్ గ్రామాల్లో మోహరం ఉత్సవాలు కనుల పండుగవగా జరుపుకున్నారు.

మనూర్ మండలంలో...

మనూర్, జూలై 29, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం మోహరం వేడుకలను పురస్కరించుకుని పీర్లను, దూత్‌పీర్లను ఊరేగించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని మజీదులో, ప్రత్యేక స్థానాల్లో ఏర్పాటు చేసిన పీర్లను గ్రామస్థులు దర్శించుకుని మొక్కుబడిలో భాగంగా పీర్లకు దట్టీలు కప్పారు. చిన్నారులు, యువకులు పీర్ల ఊరేగింపులో పాల్గొని చేసిన నృత్యాలు, ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో పండగ ప్రశాంతంగా జరుపుకున్నారు.

పాపన్నపేట మండలంలో...

పాపన్నపేట, జూలై 29, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ప్రజలు మోహరం ఉత్సవాలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పాపన్నపేటలోని పాత చెరువు దగ్గర మోహరంను పురష్కరించుకుని పీర్ల జాతర నిర్వహించారు. మోహరం ఉత్సవాల్లో కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పీర్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

కొల్చారం మండలంలో...

కొల్చారం, జూలై 29 ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా పీర్ల మండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. కొల్చారంతోపాటు రంగంపేట గ్రామంలో మసీదుల వద్ద నూతన వస్త్రాలు, పూల దూదితో అలంకరించిన హసేన్, హుస్సేన్,